విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
మంగళవారం 21, నవంబరు 2023 4 పేజీలు

చినుకు పడితే చిత్తడే..రోడ్లన్నీ జలమయం

నెల్లూరులో ఓ మోస్తరు వర్షం..పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు

విశాలాంధ్ర -నెల్లూరుటౌన్: వర్షాలు వస్తున్నాయంటే నెల్లూరు నగర ప్రజలు హడలిపోతున్నారు. కొద్దిపాటి వర్షం కురిసిన రోడ్లపైకి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. కొద్దిపాటి వర్షానికి నెల్లూరు నగరంలో రోడ్లు పై నడిచే పరిస్థితి లేకుండా పోయింది. చిన్నపాటి వర్షానికి కూడా నెల్లూరు నగరంలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరుతోంది. పారిశుధ్యం కూడా అధ్వానంగా నిత్యం రద్దీగా ఉండే ట్రంకు రోడ్డు, పొగతోట, బృందావనం, సండే మార్కెట్ ప్రాంతం ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో ఎన్నో ప్రాంతాలు కొద్దిపాటి వర్షానికి జలమయమవుతున్నాయి. ఉండడంతో దోమలు తీవ్రత పెరిగింది. కొద్దిపాటి వర్షానికి రోడ్ల అధ్వారంగా తయారవుతున్నాయి. కాలువల్లో పూడిక తీయకపోవడంతో డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరుతోంది. నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు స్పందించాల్సి ఉంది.నెల్లూరు నగరంలో సోమవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంది. కొంత సేపు ఎండ అనంతరం అకస్మాత్తుగా వర్షం ప్రారంభమైంది. ఉదయం సుమారు గంటన్నర పాటు వర్షం కురిసింది. కొంత తెరపిచ్చి మధ్యాహ్నం మళ్లీ వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఉదయం ప్రజలు వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చే సమయంలో వర్షం కురవడంతో ప్రజల ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

సభ్యుల సహకారంతో సహకార రంగం అభివృద్ధి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 70వసహకార వారోత్సవాలు ముగింపు సభ సోమవారం నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో జరిగింది. ఈ సందర్భంగా సహకార రంగానికి చెందిన పతాకాన్ని బ్యాంక్ చైర్మన్ అరిగెల నాగేంద్ర సాయి ఎగురవేశారు. అనంతరం జరిగిన సభకు ఆయన అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా చైర్మన్ నాగేంద్ర సాయి మాట్లాడుతూ సహకార రంగం అభివృద్ధి చెందాలంటే అది పూర్తిగా సభ్యుల సహకారంతోనే జరుగుతుందన్నారు. వంద సంవత్సరాల పైన చరిత్ర కలిగిన నెల్లూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంకు కేవలం సభ్యుల సహకారంతోనే ఎంతో దిగ్విజయంగా సభ్యులకు రుణాలను అందజేయడం జరుగుతున్నది. అయితే ఇటీవల రిజర్వ్ బ్యాంక్ నుంచి వచ్చిన ఆదేశాను సారం రుణాలు ఇచ్చేందుకు వారు చెప్పిన నిబంధనలు కొంతమేరకు సహకార రంగానికి ఇబ్బందులు కలగడం అనేది వాస్తవమని అన్నారు. సహకార రంగ వారోత్సవాలను ఈరోజు ముగింపు సభ నెల్లూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంకులో జరుపు కోవడం చాలా సంతోషదాయకం అని చైర్మన్ నాగేంద్ర సాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా సహకార ఆడిటింగ్ అధికారి కె తిరుపతయ్య మాట్లాడుతూ మానవ మనుగడకి విద్య ఎంత అవసరమో సమాజ అభివృద్ధికి సహకార రంగం అంతే అవసరమన్నారు. ఈ సందర్భంగా ఆయన సహకార విద్య,శిక్షణ యొక్క పునరుద్ధరణ అనే అంశంపై సవివరంగా వివరించారుఈ కార్యక్రమంలో జిల్లా సహకార రంగ విద్యా అధికారి శ్రీనివాసులు నెల్లూరు అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఉపాధ్యక్షులు నల్లగండ్ల శ్రీనాథ్, పాలకమండలి సభ్యులు కనుపర్తి శ్రీనివాసమూర్తి, మన్నెంజీవన్ శేఖర్ రెడ్డి,సప్రం మహేశ్వరమ్మ, అత్రవనం నాగలక్ష్మి, లతీఫ్ అహ్మద్ బ్యాంకు ఇంచార్జ్ సీఈవో ఏం అనిత వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు సభ్యులు, ఖాతాదారులు బ్యాంకు సిబ్బందితదితరులుపాల్గొన్నారు.

తపాలాశాఖకు రూ.2.13 లక్షల జరిమానా.!

జిల్లా వినియోగదారుల కోర్టు జడ్జి జింకా రెడ్డి శేఖర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తపాలా శాఖ కు రూ.2.13 లక్షల జరిమానా విధించిన జిల్లా వినియోగదారుల కోర్టు జడ్జి జింక శేఖర్ రెడ్డితీర్పు .సేవాలోపానికి గాను నష్టపోయిన బాధితురాలికి రూ.2.13 లక్షల జరిమానా చెల్లించాలని తపాలా శాఖను ఆదేశిస్తూ ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియగదారుల కోర్టు న్యాయ మూర్తి జింకా రెడ్డి శేఖర్ తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు జిల్లా కావలికి చెందిన బాధితురాలు అనుమకొండ వెంకట రత్నమ్మ ఏడాదికి 7.7 శాతం వడ్డీతో కూడిన 5 ఏళ్ల ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతా తెరవడానికి 2020 మార్చి 20న పోస్టల్ ఏజెంట్ కు రూ.30 లక్షలకు చెక్, డాక్యుమెంట్లను ఇచ్చింది. అదే రోజు ఖాతా తెరుస్తానని ఏజెంట్ హామీ ఇచ్చి చెక్ ను కావలి పోస్ట్ మాస్టర్‌కు అందజేశాడు. ఖాతా గురించి ఏ సమాచారం తెలియకపోవడంతో 2020 ఏప్రిల్ 2న బాధితురాలు ఆన్లైన్ లో తపాలా శాఖకు సంబంధించిన వెబ్సైట్ లో ఫిర్యాదు చేసింది. తపాలా శాఖ ఆత్మకూరు సూపరింటెండెంట్ ఆదేశాలతో పోస్టుమాస్టర్ ఏప్రిల్ 28న బాధితురాలి ఫిర్యాదుకు జవాబు ఇచ్చాడు. దాక్యుమెంట్ల ధృవీకరణ తరువాత 2020 మార్చి 30న చెక్ ను పోస్ట్ మాస్టర్ స్టేట్ బ్యాంక్ కు పంపాడని, 2020 ఏప్రిల్ 2న చెక్ డబ్బు మొత్తం పోస్ట్ మాస్టర్ అకౌంట్ కు జమ చేయబడింన్నాడు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుంచి వడ్డీ శాతాన్ని 7.7 శాతం నుంచి 6.7 శాతానికి తగ్గించిందని.. ఏప్రిల్ 2వ తేదీన డబ్బులు జమచేయబడడంతో అదే రోజున వెంకట రత్నమ్మ పేరుతో అకౌంట్ ను తగ్గించిన వడ్డీ శాతం ప్రకారం బాధితురాలి ఖాతాను తెరిచారని జవాబు లో పేర్కొన్నారు. దీంతో బాధితురాలు చెక్ మార్చి 23వ తేదీనే అందించానని.. 7.7 శాతం వడ్డీ తోనే ఖాతా ఉండాలని అభ్యర్థించించినా తపాలా శాఖ పట్టించుకోలేదు. దీంతో బాధితురాలు వినియోగదారుల కోర్టును ఆశ్రయించింది. కరోనా కారణంగా రోజుకు 50 శాతం సిబ్బంది మాత్రమే విధులకు హాజరు కావడంతో చెక్ ను ఆలస్యంగా బ్యాంక్ కు పంపించారని, ఏప్రిల్ 2వ తేదీ డబ్బులు జమకావడంతో అదే రోజున ఖాతా తెరిచామని.. తమ తప్పు లేదని తపాలా శాఖ తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు. కేసును విచారించిన న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ తీర్పు ఇస్తూ.. ఖాతాను మార్చి 23వ తేదీన ప్రారంభించబడుతుందని తెలియజేసి తపాలా శాఖ ఏజెంట్ అవసరమైన అన్ని పత్రాలతో చెక్‌ను అదే రోజు సేకరించాడని. ఖాతాను తెరవడానికి మరియు క్లియరెన్స్ కోసం చెక్కును పంపడానికి అవసరమైన అదనపు నిబంధనలు ఉంటే దాని గురించి మార్చి 23వ తేదీనే భాదితురాలికి తెలియ చేసుండాల్సిందన్నరు. కానీ బాధితురాలు

2లో

బస్సుఆగిపోతే సిబ్బందిపై బెదిరింపు తగదు

ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: బస్సుల కండిషన్ పై శ్రద్ధపెట్ట కుండా బస్సు ఆగిపోతేసిబ్బందిపై చర్యలుతీసుకుంటామని చేస్తున్న బెదిరింపు చర్యలు తగదు అని ఏపిపిటిడి (ఆర్టీసి)ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు అన్నారు. నెల్లూరు బస్సుస్టాండు ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో నెల్లూరు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ బస్సులు కాలం చెల్లినవే తిప్పు తున్నప్పటికీ యూనియన్లుగా అన్ని విధాలుగా సహకరిస్తూ ప్రయాణీకులకు ఇబ్బంది కలిగించ కూడదన్న లక్ష్యంతో అన్ని గ్యారేజ్‌లలోను, వర్కుషాపులలోను మెయింటెనెన్సు విభాగం సిబ్బంది, అవకాశం ఉన్నంత వరకు బస్సులు సక్రమంగా తిప్పేందుకు సహకరిస్తున్నారు.ఇలాంటి పరిస్థితులలో కూడా ఏదైనా బస్సు మార్గమధ్యంలో అనివార్య కారణాలవలన ఆగిపోతే దానికి మెయింటెనెన్సుపరంగా సిబ్బందిని బాధ్యులను చేస్తూ బదిలీలు చేస్తామని నెల్లూరు 1 డిపోలో డిపో మేనేజర్ నోటీసు బోర్డు వేయడం సమంజం కాదన్నారు. ఈలాంటి బెదిరింపు చర్యలు చేస్తూ ఎక్కడ నోటీసు బోర్డులు వేసినాసరే వెంటనే తొలగిం చాలని, లేదంటే ఈవిషయాన్ని ఆర్టీసిమేనేజింగ్‌డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు దృష్టికి తీసుకొనివెళతామని, ఏపిపిటిడి (ఆర్టీసి)ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుపలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి జి.నారాయణరావుతెలిపారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా డిపోలలో డిపోమేనేజర్లు,గ్యారేజ్ సూపర్ వైజర్లు అలాగే వర్కుషాఫ్ యూనిట్లలో వర్క్స్ మేనేజర్లు బస్సులు కండిషన్ సరిచేసేందుకు సంబందిత మెకానిక్‌లు కోరిన విధంగా స్పేర్ పార్ట్సుగాని,టూల్సుగాని అధికారులు సప్లయి చేయలేద న్నారు. అధికారులు బస్సులు మార్గమధ్యంలో ఆగిపోతే గ్యారేజ్ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేస్తూ నోటీసుబోర్డులు వేయడం సరికాదని హితవు పలికారు. ఈవిధంగా నెల్లూరు1 డిపోలో డిపోమేనేజర్ వేసిన నోటీసుబోర్డును వెంటనే తొలగించాలని దామోదరరావు డిమాండ్ చేసారు. టిడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత సర్కులర్ 1/2019 మార్గదర్శకాలు ప్రక్కనపెట్టే విధంగా అధికారుల ప్రయత్నాలను మానుకోవాలని లేనట్లయితే ఉద్యోగుల ఆందోళనకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.అలాగే ఏపిపిటిడి (ఆర్టీసి) ఉద్యోగులకు ప్రభుత్వం నుండి చెల్లించాల్సిన మూడుసంవత్సరాలు లీవ్ ఎన్ క్యాష్ మెంటు డబ్బులు, 2022

2లో

నాసిరకం నిర్మాణాలతో కూలిపోతున్న జగనన్న ఇళ్ళు

- నిర్మాణంపై, అంతులేని అవినీతి బాగోతంపై సమగ్రమైన విచారణ జరిపించాలి
- నిరసన తెలిపే కనీస హక్కును కాలరాస్తున్న పోలీసులపై చర్య తీసుకోవాలి
- ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా

విశాలాంధ్ర-కావలి : నాసిరకం నిర్మాణం కారణంగా పట్టణంలోని ముసునూరు జగనన్న మెగా లేఔట్ లో చిరుజల్లులకే కూలిపోతున్న ఇళ్ల నిర్మాణం పై సమగ్ర విచారణ జరిపించాలని, జగనన్న ఇళ్లల్లో చోటు చేసుకున్న అంతులేని అవినీతి బాగోతంపై లోతైన విచారణ జరపాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక కావలి సభ్యులు సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ కరవది భాస్కర్(సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసీ), కొప్పర్తి నాగరాజు (సిపిఐ), జ్యోతి బాబురావు (టిడిపి), పసుపులేటి పెంచలయ్య (సిపిఎం), మన్నేపల్లి రిషికేష్ (జనసేన) మాట్లాడుతూ పిచ్చుక గూళ్ళు, కాకుల గూళ్ళు కంటే జగనన్న ఇళ్ల నిర్మాణం దారుణంగా ఉందని ఎద్దేవా చేశారు. అంతే కాకుండా అంతులేని అవినీతి బాగోతం చోటుచేసుకుందని తక్షణమే సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భూ సేకరణ పేరుతో ప్రభుత్వ ఖజానాకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గండి కొట్టి, నయా బందిపోటుగా మారాడన్నారు. నాడు ఎమ్మెల్యే అమ్మిన రేటుకి నేడు ఒక్క ఎకరా అయినా ఎమ్మెల్యే కొనగలరా? అని సవాల్ చేశారు. చదును పేరుతో కోట్ల రూపాయల గ్రావెల్ అమ్ముకున్నారని, నీటి కనెక్షన్ల పేరుతో నాసిరకం పైపులు వేశారన్నారు. ఎన్ని బోర్లు వేశారు? ఎంత నీటిని సరఫరా చేశారు? చెప్పాలని డిమాండ్ చేశారు. క్యూరింగ్ పేరుతో ప్రైవేట్ ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తూ దొంగ బిల్లులు చేసుకుంటున్నారని ఆరోపించారు. అవినీతి జరగట్లేదని అంటున్న స్థానిక ఎమ్మెల్యే జగనన్న ఇళ్లపై విచారణ కమిటీని వేయించగలరా? అని సవాల్ చేశారు. జగనన్న ఇల్లు నిర్మాణం చూసినా, అక్కడ జరుగుతున్న బాగోతం చూసినా అవి పేదల కోసం కడుతున్న ఇల్లు కాదని, అవినీతి గద్దలైన పెద్దల కోసం జరుగుతున్న వ్యవహారమని తెలిపారు. ఇంత నాసిరకం నిర్మాణం జరుగుతున్నా క్వాలిటీ కంట్రోల్ అధికారులు కానీ, హౌసింగ్ బోర్డ్ అధికారులు కానీ, కనీసం పరిశీలించకపోవడం దారుణమని అన్నారు. హౌసింగ్ బోర్డు అధికారులే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి నాసిరకం ఇళ్ల నిర్మాణానికి పూనుకొని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని

2లో

బస్సుఆగిపోతే సిబ్బందిపై బెదిరింపు తగదు

(మొదటి పేజీ తరువాయి)

జనవరిలో ఇచ్చిన డిఏకి సంబందించిన 18 నెలలు డిఏ అరియర్సును జీఓ ప్రకారం మూడువిడతల్లో చెల్లిస్తామని చెప్పిన విధంగా వెంటనే చెల్లించాలన్నారు.అలాగే ఈనెల జీతంతో చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించిన 2022 జూలై డిఏ ను కలిపేలా చూడాలని దామోదరరావు విజ్ఞప్తి చేసారు. ఆర్టీసి ఇ.యు స్టేట్ డిప్యూటీ జెనరల్ సెక్రటరీ జి.నారాయణరావు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులు చెల్లించాల్సిన ఓవర్టైమ్డ్యూటీలు(ఓటి)అలవెన్సులు,నైట్ హాల్టు డ్యూటీలు అలవెన్సులు,ట్రజరీలలో పెండింగు పెడుతున్న మెడికిల్ బిల్లు చెల్లించి ఆర్టీసి ఉద్యోగులను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈసమావేశంలో నెల్లూరు జోన్ ఇ.యు కార్యదర్శి దాసరి బాబూశ్యామ్యూల్ మాట్లాడుతు జోన్‌లో పిటిడి(ఆర్టీసి)ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలపై ఈనెల 11 న ఒంగోలులో జోన్‌లో ఉన్న ఐదు జిల్లాల నాయకులు ఈసమావేశంలో తీసు కున్న నిర్ణయాలమేరకు ఇప్పటికే ఆయా జిల్లాల ఆర్టీసి ప్రజా రవాణా అధికార్లుకు మెమోరాండాలు ఇస్తున్నామని నాలుగు రోజుల్లో నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు కూడా జోన్ లో ఉన్న సమస్యలు పైనా,కొంతమంది అధికార్లు,సూపర్ వైజర్లు వ్యవరిస్తున్న తీరుపైనా మెమోరాండం ఇవ్వనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు వివిప్రసాద్,జిల్లాకార్యదర్శి ఓవిప్రసాద్,నాన్ ఆఫరేషన్ రీజనల్ అధ్యక్షులు సజ్జాజనార్ధన్‌తో పాటు జోనల్ నాయకులు రవి కుమార్, జిల్లా నాయకులు మాల్యాద్రి,వియస్ రావు,మొహిబుల్లా,రవి డిపోల నాయకులు పాల్గొన్నారు.

నాసిరకం నిర్మాణాలతో కూలిపోతున్న జగనన్న ఇళ్ళు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఇది ఏ ఒక్క ఇంటి సమస్య కాదని, ఎనిమిది వేల కుటుంబాల సమస్య అని అన్నారు. ఎనిమిది వేల కుటుంబాల ప్రాణాలతో చెలగాట మాడుతున్న అతిపెద్ద అవినీతి బాగోతం అని అన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణంపై ఇంత ఆందోళన జరుగుతున్నా, కావలి ఆర్డీవో పరిశీలించకపోవడం శోచనీయమని అన్నారు. తాము శాంతియుతంగా ధర్నా చేస్తుంటే కావలి రూరల్ సీఐ రాజేష్ అత్యుత్సాహం ప్రదర్శించారని, ధర్నా చేయకూడదని, నినాదాలు ఇవ్వకూడదని పోలీసు జులూం ప్రదర్శించాడని అన్నారు. నిరసన తెలియజేసే హక్కును కాలరాసే విధంగా, అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించాడని అన్నారు. అధికార పార్టీ దగ్గర మార్కులు కొట్టేయడానికి విన్యాసాలు చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ఆయన పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి మహేష్, గోసల రవికాంత్, గడే నాగార్జున, తోట శరణ్, వెంగలశెట్టి కళ్యాణి, వేణు, మస్తాన్, సునీల్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

రూ.2.13 లక్షల జరిమానా.!

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 20న తపాలా శాఖ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ఫిర్యాదు చేసే వరకు ఖాతా స్థితిని తెలియజేయక పోవడం తపాలా శాఖ సేవా లోపమని పేర్కొన్నారు. బాధితురాలి నష్ట పరిహారం కు గాను రూ.1,58,247 లు, మానసిక ఆవేదనకు గాను రూ.50 వేలు, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు తీర్పు వెలువడిన 45 రోజుల్లో చెల్లించాలని తపాలా శాఖను ఆదేశించారు. తీర్పు కార్యక్రమం లో మెంబర్ బాలసుధ పాల్గొన్నారు.

స్పందనకు 15 ఆర్జీలు..పరిష్కరించాలని తక్షణం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 15 అర్జీలు రావడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ ఎస్.మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. వచ్చిన 15 ఆర్జీల సమస్యలను త్వరగా తిను పరిష్కరించటం జరుగుతుందన్నారు. పురపాలక సంఘ పారిశుద్ధ్య, ఇతర సమస్యలను మున్సిపల్ కార్యాలయం ఫోన్ నెంబర్ 9177700267 నంబర్ ద్వారా తెలియపరచవలెనని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని సెక్షన్ హెడ్స్ లు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ కేసులో చంద్రబాబుకి బెయిల్ హర్షం వ్యక్తం చేసిన కోటపాటి

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కోటపాటి జనార్ధన్ రావు మీడియాకు తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగంగా చంద్రబాబుపై నిరాధారమైన ఆరోపణలతో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందని గగ్గోలు పెట్టిన "న్యాయం గెలిచింది - ప్రజలకు నిజం తెలిసిందని" కోటపాటి అన్నారు. చంద్రబాబుపై జగన్మోహన్ రెడ్డి చేసిన ఆరోపణలలో వాస్తవం లేదనే విషయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలని , చంద్రబాబు నాయుడు నిప్పులాంటి వారనే విషయాన్ని వైసీపీ శ్రేణులు గుర్తుంచుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని 2024 సంవత్సరంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని కోటపాటి జనార్ధన్ రావు అన్నారు.

చంద్రబాబుకు బెయిల్‌తో ప్రపంచమంతా ఆనందం

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరులో మీడియాతో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుకి ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయం నిన్న ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా ఓడిపోయిందని బాధలో ఉన్న వారందరికీ ఈరోజు రిలీఫ్ లభించింది. ప్రపంచంలోని తెలుగు ప్రజలందరూ ఆనందంలో ఉన్నారు రెగ్యులర్ బెయిల్ లోనూ కండీషన్లు కొనసాగించాలని సీఐడీ వాదించినా హైకోర్టు అంగీకరించకపోవడంశుభపరిణామంచంద్రబాబు నాయుడి స్వేచ్ఛను తగ్గిస్తే ఎన్నికల పరిణామాలపై ఆ ప్రభావం పడే అవ కాశం ఉందన్నారు. కావున ఆయనకు నిర్బంధాల నుంచి విముక్తి కల్పిస్తున్నట్టు కోర్టు వ్యాఖ్యానించింది. ఓ వెండార్ సర్వీసు టాక్స్ ఎగ్గొట్టాడనే విషయాన్ని తిప్పితిప్పి చంద్రబాబు నాయుడు మీదకు తెచ్చి అక్రమ కేసు కట్టారు సబ్ కాంట్రాక్టర్ టాక్స్ ఎగ్గొట్టిన దానికి చంద్రబాబునాయుడు ఎలా బాధ్యుడవుతారు. కనీసం ఆ సమాచారం కూడా ఆయనకు తెలుసనే ఆధారాలు లేవని హైకోర్టు బెయిల్ తీర్పులో పేర్కొందిశరత్ అసోసియేట్ ఆడిటర్స్ ఇచ్చిన ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టుపై ఆధారపడి చంద్రబాబు నాయుడిపై కేసు పెట్టారు ఒరిజినల్ మినిట్స్ కాపీ తమకు ఇవ్వలేదని, కేవలం జెరా క్స్ కాపీలు మాత్రమే ఇచ్చారని శరత్ అసోసియేట్ చెబుతోంది. జెరాక్స్ కాపీల ఆధారంగా ఫోరెన్సిక్ ఆడిట్ ఎలా చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. వీటన్నింటిపై జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ తలదించుకు ని సిగ్గుపడాలన్నారు.ఈ నెల 29వ తేదీ తర్వాత మా నాయకుడు చంద్రబాబు నాయుడు స్వేచ్ఛగా ప్రజల మధ్యలోకి రాబోతున్నారు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ చేస్తున్న కుట్రలు, కుతంత్రాలకు పదింతలుగా బుద్ధిచెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు వచ్చే ఎన్నికల్లో వైసీపీకి దక్కేది సింగిల్ డిజిట్ సీట్లు మాత్రమేనన్నారు.

ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు మాగుంట లేఅవుట్ కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలలో తూర్పు రాయ లసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని మూడు జిల్లాల నుంచి వచ్చిన పలువురు ప్రైవేట్ పాఠశాలల నాయకులు కలిసి అభినందించారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠ శాలలకు 8 సంవత్సరాల గుర్తింపు సాధించడంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కృషి ఎంతో ఉందని వారు కొనియాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు చంద్రశేఖర్ రెడ్డి ప్రైవేటు పాఠశాలలకు 8 సంవత్సరాల గుర్తింపు తీసుకువస్తానని హామీ ఇచ్చారని . ఇచ్చిన హామీ ప్రకారం ప్రైవేటు పాఠశాలకు ఎనిమిది సంవత్సరాలు రెన్యువల్ లభించేలా ప్రభుత్వాన్ని ఒప్పించి జీవో విడుదల చేయించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. చెప్పాడంటే. చేస్తాడంతే అన్న మాటకునిదర్శనంముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారేనని.. ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మూడు సంవత్సరాలుగుర్తింపు పొందిన పాఠశాలలకు ఎనిమిది సంవత్సరాలుగుర్తింపు దక్కేలా అవకాశం కల్పించాలని కోరినప్పుడుప్రభుత్వసలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ,మంత్రి బొత్స సత్యనారాయణ ఎంతో సానుకూలంగా స్పందించారన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవో విడుదల చేయించారని తెలిపారు. అనంతరం పలువురు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు చిత్తూరు ప్రకాశం జిల్లాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీకి విశేష స్పందన

38

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్, పోతురాజుమిట్ట ప్రాంతాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు ఉదయం ఉదయం 6 గంటల నుంచే 15 వ వార్డులో తిరిగారు. ముస్లిం మైనారిటీలకు జరుగుతున్న అన్యాయాలపై తాము చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని నాగేశ్వరరావు కోరారు. రాబోయే ఎన్నికల్లో పార్టీకి మద్దతు పలకాలని సూచించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, బాషా, హషిం, రసూల్, గౌస్ బాషా, రియాజ్, అమిరుల్లా బాబు, షఫీ, నయూమ్, మాభాష వలీబాషా, భాషిద్, రహంతుల్లా, జూబేర్, ఖాదర్ బాషా, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ మున్నా, షేక్ రూబీ, సయ్యద్ గౌస్ బాషా, అహ్మద్ భాష, సయ్యద్ బాబు, వలి భాష చవిడిబోయిన వెంకటకృష్ణ, కోటపూరి శీను, రాజశేఖర్, కొత్తూరు వెంకట సుధాకర్ కాకుమాని మాల్యాద్రి, సయ్యద్ జియావుద్దీన్, షేక్ కరీముల్లా, షేక్ ఫిరోజ్, రెహమాన్, లింగాబత్తిన మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు.

జగనన్నను ఆదరిద్దాం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో భాగంగా స్థానిక సచివాలయం శ్రీనగర్ కాలనీలో జరిగిన సభలో జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన వట్టి మాటలు కాకుండా పేదరికంలో మగ్గుతున్న ప్రజలకు స్వాంతన చేకూరుస్తుంది. మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ సచివాలయం పరిధిలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన వారికి అందించడం జరిగింది ప్రజల మోములో ఆనందం వ్యక్తం అవుతోంది అని అన్నారు. ముందుగా సచివాలయం పరిధిలో సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించే బోర్డు ను ఆవిష్కరించారు.

జగనన్నకు చెబుదాం అర్జీలపై శ్రద్ధ చూపండి : జేసీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చేఅర్జీలనునిర్థిష్ట గడువు లోపు సంతృప్తికరస్థాయిలోపరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, అధికారులనుఆదేశించారు. సోమవారం నెల్లూరుకలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, డిఆర్ఓ లవన్న , జడ్పి సీఈఓ చిరంజీవి లతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ఒకసారి వచ్చిన అర్జీ మళ్లీ మళ్లీ రాకుండా సమస్యను సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని సూచించారు. కొన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించి వచ్చిన అర్జీలే మళ్లీ వస్తున్నాయని అలాంటి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరిష్కరించాలని, లేనిపక్షంలో ఎందువలన పరిష్కారం చేయలేకపోతున్నామోస్పష్టంగా దరఖాస్తుదారులకుతెలియచేయాలన్నారు. సోమవారంజరిగిన జగనన్న కుచెబుదాంకార్యక్రమంలోమొత్తం 260 అర్జీలు రావడంజరిగిందని, ఇందులో రెవిన్యూశాఖకుసంబంధించి 185 అర్జీలు,పురపాలక శాఖ కు సంబంధించి 16, సర్వే ల్యాండ్ రికార్డ్స్ కు సంబంధించి 12, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి 12 అర్జీలు తదితర శాఖలకు సంబంధించి ఎక్కువ సంఖ్యలో అర్జీలు వచ్చాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా, హౌసింగ్, ఐసిడిఎస్ పిడిలు రవీంద్ర, నాగరాజు,హేన సుజన, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, డిఎస్ఓ వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిసత్యవాణి తదితరజిల్లాఅధికారులు పాల్గొన్నారు ..

ఆ మహా శివుని ఆశీస్సులు అందరికీ అందాలి : మంత్రి కాకాణి

విశాలాంధ్ర-ముత్తుకూరు : కార్తీక మాసం సందర్భంగా కృష్ణపట్నం గ్రామంలో ఉన్న శ్రీ సిద్దేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు అందాలని తాను కోరుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం కృష్ణపట్నం గ్రామంలోని శ్రీ మనో సిద్దేశ్వర ఆలయంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రాగానే ఆలయ చైర్మన్ పెదపాలెం సుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనార్దన్ రెడ్డిలు లు పూర్ణకుంభంలో మంత్రి ఆహ్వానం పలికారు. త్వరలో మనము సిద్దేశ్వర నూతన ఆలయాన్ని కూడా అన్ని అనుమతులు తీసుకొని శంకుస్థాపన కార్యక్రమం చేపడతామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి మండల కేంద్రంలో మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గంగవరపు సుగుణ, నాయకులు కాకుటూరు లక్ష్మణ్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఆలపాక సీనయ్య, ముత్యం గౌడ్, మామిడాల సీనయ్య, పసుపులేటి గోవిందయ్య, కట్ట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

నలిశెట్టి శ్రీధర్ పై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

జాయింట్ కలెక్టర్‌కు జనసేన నాయకులు కిషోర్ వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న నలిశెట్టి శ్రీధర్ పై, దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని కోరుతూ, జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ కు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ సోమవారం స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం, దువ్వూరు గ్రామంలో ప్రభుత్వా అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్నారు.ఆ లారీలను ఆపినందుకుగాను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ పై పలువురు దాడికి పాల్పడ్డారన్నారు. ఇప్పటివరకు దాడి సంఘటనపై కట్టకపోవడం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. దాడికి పాల్పడిన వారి పై తక్షణమే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఏటూరు రవి, కృష్ణారెడ్డి, నళిశెట్టి శ్రీధర్, అళహరి సుధాకర్, బొబ్బేపల్లి సురేష్, వీర మహిళా హైమావతి తదితరలు పాల్గొన్నారు.

స్కాములపై పేటెంట్ హక్కులన్నీ జగన్ వే..

వైసీపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి - ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - ఉలవపాడు : స్కిల్ డెవలప్మెంట్ కేసులో నారా చంద్రబాబు నాయుడు ఎలాంటి అవినీతికి పాల్పడలేదని హైకోర్టు నమ్మింది కాబట్టే, ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేశారని కందుకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అక్రమ కేసు పెట్టించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. ఉలవపాడు మండలం ఉలవపాడు గ్రామంలోని కృష్ణుడి గుడి ప్రాంతంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, గ్రామపార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, ఎంపీటీసీ దార్ల ఎలమందమ్మ, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు సన్నిబోయిన ప్రభావతి, పార్టీ నాయకులు తొట్టెంపూడి మాల్యాద్రి, దార్ల మల్లికార్జున, ఓగుబోయిన యానాది, షేక్ బాజీ, చిరుతోటి గిరిబాబు, షేక్ యేజేస్, పున్నేపల్లి మస్తాన్ రావు, కందగడ్ల బ్రహ్మయ్య, కోడూరి ఆదాము, సయ్యద్ ఆలీ, బెల్లం కృష్ణమోహన్, కన్నా ప్రసాద్, పోలుబోయిన శ్రీనివాసులు, మద్దసాని మహేంద్ర, పుల్లంశెట్టి వెంకటేశ్వర్లు, అమ్మనబ్రోలు మాధవ, గొత్తుల జనార్ధన్, కాకర్లపూడి నాగరాజు, బత్తిన రమేష్, రాచగర్ల శివకుమార్, జాజుల రవి తదితరులు పాల్గొన్నారు.

షిఫ్ట్ ఆపరేటర్ని తొలగించడం అన్యాయం :టిడిపి

విశాలాంధ్ర -మనుబోలు : వీరంపల్లి సబ్‌స్టేషన్లో షిఫ్ట్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న భాను చందర్‌ను విధులనుంచి అన్యాయంగా తొలగించారని మనుబోలు మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ కొన్ని రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న భానుచందర్ కు మనుబోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి ఉపాధ్యక్షుడు కరియావుల మధు నాయుడు. లక్ష్మీనర సింహపురం సర్పంచ్ కడియావుల సునీల్ ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య. మండల సీనియర్ నాయకులు సూరిశెట్టి నాగేశ్వరరావు పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.

సమస్యలు తెలుసుకోండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : వాలంటీర్లు, గృహ సారధులు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ గండవరపు సుగుణ తెలిపారు. జగనన్న ఎందుకు అనే కార్యక్రమం కింద సచివాలయ సందర్శన కార్యక్రమాన్ని సోమవారం బ్రహ్మదేవం 2 సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల మొత్తాలను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని వాలంటీర్లు గ్రోసార్లు ఇంటింటికి తీసుకుని వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఏవైనా సంక్షేమ పథకాలు వారికి అందకపోతే అర్హులైనట్లయితే వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అనంతరం పార్టీ పతాకాన్ని జడ్పిటిసి బందెల వెంకటసుబ్బయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెందోటి సుధాకర్, నాయకులు సుబ్రమణ్యం, జిమిల్ భాష, బషీర్ భాష, మస్తాన్, సాయి రెడ్డి, సచివాలయం డిడిఓ వాసుదేవరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

బీసీలు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి:రామచంద్రయాదవ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : బీసీల ఆశాజ్యోతి భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ కు కందుకూరు ప్రాంతంలోని బీసీ సామాజిక వర్గ నేతలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పుంగనూరు వెళ్తూ మార్గమధ్యంలో రామచంద్ర యాదవ్ కందుకూరుకు చేరుకున్నారు ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నుండి బీసీ సామాజిక వర్గ యువత భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు అనంతరం శ్రీ అంకమ్మ తల్లి వారి దేవస్థానానికి చేరుకున్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణం అద్భుతమని కందుకూరు ప్రజలకు అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీసీ సామాజిక ప్రజల హక్కుల సాధన కోసం ఎల్లవేళలా అండ గా ఉండ డమే తన

లక్ష్యమన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాధికారం అందించేం దుకు నిరంతరం శ్రమిస్తున్నానన్నారు. పలువురు బిసివై పార్టీలో చేరారు. కుమ్మర సత్యనారాయణ, మిరియం శ్రీనివాసులు, సిసింద్రీ చల్ల బాలా యాదవ్, అప్పనబోయిన మాధవ, కుమ్మర నరసింహారావు, గుత్తుల హరిబాబు, పవన్ భార్గవ్, వీరబాబు, బక్క ముంతల బాలాజీ ఉన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన :సిడిపిఓ షర్మిష్ట

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో కందుకూరు ప్రాజెక్టు పరిధిలోని వలేటి వారిపాలెం మండలంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రీవేషన్ చైల్డ్ మ్యారేజ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాల్య వివాహములు జరగకుండా కొన్ని పోస ర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో అహ్మద్ రఫిక్, జడ్పిటిసి ఇంటూరు భారతి,ఎంపీపీ పొనుగోటి మౌనిక,ఎంఈఓ మలి కార్జున,ఎంఓ దీపిక, సూపర్వైజర్లు సునీత,లలిత పాల్గొన్నారు.

బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌ను కలిసిన బీసీ సంఘం నేతలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : ఒలేటివారిపాలెంలో బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌ను వలేటివారిపాలెం మండలంలోని బీసీ సంఘం నేతలు కుంభాల అంజయ్య పొట్టేలు, కిష్టయ్య పిన్ని కభిలాషు కూచిపూడి రాజా గోళ్ళ సతీష్ బక్క ముంతల మురళి నల్లగట్ల బ్రహ్మయ్య పులివెందుల వెళుతుమార్గంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

చంద్రబాబుకు బెయిల్ శుభ పరిణామం: కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: తెలుగు దేశం అధినేత, మాజీ ముఖ్య మంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు కి రెగ్యులర్ బెయిల్ మంజూరు కావటం శుభ పరిణామం అని తెలుగు దేశం నాయకుడు కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో ఆ మహా శివయ్య ఆశీస్సులతో కార్తీక సోమవారంరోజున రెగ్యులర్ బెయిల్ మంజూరు కావటం ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడి అనుభవం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరం అని, 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటునట్లు ఆయన తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు శాఖ గ్రంథాలయంలో, సోమవారం 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా, విద్యార్థిని విద్యార్థులకు వివిధ విభాగాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఎంఈఓ. సుబ్బారెడ్డి, అందజేశారు. ఎం.కె న్యూస్ అధినేత మాల కొండయ్య, ప్రముఖ రంగస్థల నటులు, నంది అవార్డు గ్రహీత, ఏసుదాస్, కందుకూరు టొబాకో బోర్డ్ ఉద్యోగి శరత్ బాబు తదితరులు. ఈ సందర్భంగా గ్రంథాలయాల ప్రాముఖ్యత, గ్రంథాలయాల వినియోగం వల్ల చేకూరే లబ్ధి గురించి వక్తలు విద్యార్థులకు సంపూర్ణంగా విశదపరిచారు. విద్యార్థులు బహుముఖ వికాసానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-జలదంకి: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని జలదంకి ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు. పుస్తక పఠనం వలన విద్యార్థులలో జ్ఞానం పెరుగుతుందన్నారు. సోమవారం జలదంకి గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో జరిగిన పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ఎస్ఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈనెల 14 నుంచి వారోత్సవాలు ప్రారంభంగా మండలంలోని పలు పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన,పలు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఐ, హెచ్ ఎం కొండారెడ్డి,పలువురు ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

టిడిపి కార్యకర్తల్లో అంబరాన్నంటిన సంబరాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి స్కిల్ స్కాంలో రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడం పట్ల కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా కందుకూరులోని కార్యాలయంలో పార్టీ నేతలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు ముచ్చు శ్రీను, చదలవాడ కొండయ్య, నాదెళ్ల వెంకట రమణయ్య, షేక్ రఫీ, గోచిపాతల మోషే, కొచ్చర్ల శ్రీను, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, వడ్డేళ్ళ రవిచంద్ర, కొత్తూరు వెంకట సుధాకర్, చుండూరు శ్రీను, వలేటి వెంకటేశ్వరరావు, దామా రాంబాబు, కల్లూరి వెంకటేశ్వర్లు, పొన్నగంటి వెంకటరామ్ వెంకటరావు, ముట్టే రామారావు, మాల్యాద్రి, సయ్యద్ గౌస్ బాషా, దాసరి ప్రమోద్, యనమల కనకరాజు, కోటపూరి శ్రీను, రావుల రవి, బద్దిపూడి శికామణి, గుమ్మా శివ, కాకుమాని మాల్యాద్రి, పొడపాటి రాధ, ద్రాక్షాయణి, ఎస్తేరమ్మ, మల్లవరపు సీత, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ షీల్డ్‌ను అందుకున్న రాచపాలెం రఘు

33

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా, నెల్లూరు జిల్లా గ్రంథాలయ షీల్డ్ ను ఏపీ హేతువాదుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ రాజ పాలెం రఘుకు అందజేసి ఘనంగా సన్మానించారు. సంస్థ ఛైర్ పర్సన్ దొంతు శారద చేతుల మీదుగా గ్రంథాలయ షీల్డ్ ను ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా రాచపాలెం రఘు మాట్లాడుతూ నేటి సమాజంలో గ్రంథాలయ సేవలు ఎంతో ఉపయోగకరమన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఆనందుకున్న ఈ షీల్డ్ మధుర జ్ఞాపకం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.కుమార్ రాజా, జిల్లా డిప్యూటీ లైబ్రేరియన్ సిహెచ్. ప్రసాద్, నెల్లూరు పట్టణ ప్రజా సైన్స్ అధ్యక్షుడు యం.సతీష్ కుమార్, స్థానిక నెల్లూరు మున్సిపల్ కార్పోరేటర్ కామాక్షి దేవి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీ మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విడవలూరు-విశాలాంధ్ర : విడవలూరులో 56 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిజి టల్ గ్రంథాలయం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా డాక్టర్.సురేంద్ర బాబు, అక్షర స్కూల్ కరస్పాం డెంట్ శ్రీనివాస్ జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయురాలు టీచర్ వాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిజిటల్ గ్రంథాలయం గురించి వివరించారు. అనంతరం పిల్లలకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం పిల్లలకు పలహారం పెట్టారు. దీంతో 56 గ్రంథాలయ వారోత్సవాలు లైబ్రేరియన్ నిరుప ఆధ్వర్యంలో 56వ గణ గ్రంథాలయ మహోత్సవాలు ఘనంగా ముగిశాయి.

చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ శుభ పరిణామం: బీద రవిచంద్ర

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : చంద్రబాబునాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు శుభ పరిణామమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిబీద రవిచంద్ర యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఆలస్యం అయినా నిజం గెలిచింది. వైసీపీప్రభుత్వ మెప్పు కోసం ప్రాకులాడిన అబద్ధపు ఆరోపణల సిఐడి ఓడింది. చంద్రబాబునాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరుతో న్యాయస్థానాల మీద నమ్మకం మరింతగా పెరిగింది. కుట్రలు, కుతంత్రాలతో న్యాయాన్ని నిర్బంధించలేరని మరోసారి రుజువైంది. ప్రజాక్షేత్రంలోకి చంద్రబాబు రాక కోసం రాష్ట్రమంతా వేచిచూస్తోంది. కోట్లాదిరూపాయల ప్రజా ధనం,విలువైన న్యాయస్థానాల సమయంను వృథా చేయడం తప్ప సిఐడి సాధించింది ఏమీ లేదు. నవంబర్ నెల 29 నుంచి ర్యాలీల్లో, సభల్లో చంద్రబాబు పాల్గొన వచ్చని న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. రాష్ట్ర, దేశ పరిధులతో సంబంధం లేకుండా చంద్రబాబుకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

స్పందన ఫిర్యాదులను పరిష్కరించండి: అదనపు కమిషనర్ శర్మద

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ కార్యా లయంలోని ఎ.పి.జె. అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో అదనపు కమిషనర్ శర్మద పాల్గొని ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. ఇంజనీరింగ్ -10, సిటీ ప్లానింగ్ - 6, హెల్త్ విభాగం - 4, సచివాలయ విభాగం - 1, ఆప్కాస్ - 1, హౌసింగ్ - 2 మొత్తం 24 ఫిర్యాదులను స్పందన వేదికలో అదనపు కమిషనర్ అందుకున్నారు. సమస్యలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు సహకరిస్తేనే పంటలు పండుతాయి

విశాలాంధ్ర -ముత్తుకూరు : రైతులు సర్దుబాటుతో సాగునీటిని వాడుకుని సహకరిస్తేనే పంటలు పండేందుకు అందించగలమని నీటిపారుదల శాఖ డిఈ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల సమావేశ మందిరంలో జరిగిన నీటిపారుదల శాఖ, రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణపట్నం, వల్లూరు ప్రధాన కాలువల ద్వారా సాగునీరు మండలంలోని చివరి ఆయకట్టు వరకు అందించాలంటే ముందుగా రైతులు ప్రధాన కాలువలను, బ్రాంచ్ కాలువలను పేరుకుపోయిన గుర్రపు డెక్క వంటి తీగలను ఆకులను యంత్రాలతో తొలగించాల్సిన అవసరం ఉంటుం దన్నారు. వ్యవసాయ శాఖ అధికారి జోష్నారాణి మాట్లాడుతూ నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతుల సాధ్యమైనంతవరకు ఆరుతడి పంటలు వేసుకోవాలని అనుసూచించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన రైతులు గతంలో తాము సాగునీటి కాలువల పనులు చేపట్టి వాటికి నేటికీ బిల్లులు కాక ఇబ్బంది పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, పొదలకూరు డి ఇ.విజయభాస్కర్ రెడ్డి, ఈఈ నాగరాజు, ఏఈలు ప్రసాద్, శేషారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సతీమణికి పరామర్శ

విశాలాంధ్ర - కావలి: పట్టణానికి చెందిన జర్నలిస్ట్, అధ్యాపకుడు, కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక కార్యవర్గ సభ్యులు మామిడాల సాయికుమార్ సతీమణి మానసను వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సోమవారం పరామర్శించారు. మానస చెన్నై లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చేతికి సంభందించిన శస్త్ర చికిత్స చేయించుకొని, కావలి గాయత్రి నగర్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకొంటున్న సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాష ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మానస ను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, పూర్తిగా విశ్రాంతి తీసుకొని ధైర్యంగా ఉండాలని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతులై కోలుకోవాలని ఆశాభావాన్ని, వ్యక్తపరిచారు. మనోనిబ్బరంగా ఉండాలని ఆమె భర్తకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బి, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామా మాధుసూదనరావు, రత్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.వి.ప్రసాద్ రావు, జాగో సంస్థ అధ్యక్షులు షేక్ జమీర్, టైం టు హెల్ప్ అధ్యక్షులు నందిపాటి రమేష్, తదితరులు పరామర్శించారు.

అట్టహాసంగా నెల్లూరు ఏఎంసి కార్యవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు ఏఎంసీనిఅన్నివిధాలఆదుకుంటమన్న మంత్రి కాకాని.నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ నూతనపాలకవర్గ ప్రమాణస్వీకారం నెల్లూరులోని జిపిఆర్ గ్రాండ్‌లో సోమవారం జరిగింది. నెల్లూరు అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పొట్లూరి స్రవంతి జయవర్ధన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలిత నూతన ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా ఒట్టూరు సుధాకర్ యాదవ్ లు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నూతన పాలకమండలి డైరెక్టర్ల చేత మార్కెటింగ్ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీకి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అదనపు నిధులు మంజూరు చేసి మార్కెటింగ్ కమిటీని అన్ని విధాల ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచి వ్యక్తులతో నిండిన నూతన ఏఎంసీ పాలకమండలిని ఏర్పాటుచేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని అభినందిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు.అదేవిధంగానూతనంగా ఏర్పడినఏఎంసీ కమిటీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. నెల్లూరు నూతనంగా ఏర్పడిన నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీకి అవసరమైన ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,ఆదాల ప్రభాకర్ రెడ్డి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆదాల పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పేద మధ్య తరగతి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమర్థవంతంగా పరిపాలన చేస్తున్నారని ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నూతన ఏఎంసీ కమిటీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి మంచి సుగుణశాలని ప్రశంసించారు. నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డిలు ప్రసంగించి నూతన పాలకమండలి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు శుభాభినందనలు తెలిపారు. నూతన అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ రాష్ట్ర మంత్రి కాగాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిలను గజమాలతో ఘనంగా సత్కరించారు. అదేవిదంగా నూతన అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, ఒట్టురు సుధాకర్ యాదవ్, పాలక మండలి సభ్యులను నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమానికి స్వర్ణ వెంకయ్య గూడూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోడూరు కల్పలత,వై వి రామిరెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్,వేలూరుశివ సునీల్ రెడ్డి,మొయిళ్ళా గౌరీ,మల్లుసుధాకర్రెడ్డి,కోడూరుమీరారెడ్డి, నెల్లూరురూరల్నియోజకవర్గం లోని కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు నెల్లూరు అగ్రికల్చమార్కెటింగ్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

మత్స్యకారుల భద్రతకై రూ.50 లక్షలతో మేకనైజ్డ్ బోట్

విశాలాంధ్ర -బిట్రగుంట: సముద్రంలో చేపల వేటే జీవనాధారంగా జీవించే మత్స్యకారులకు ఇబ్బందులు కలిగిస్తూ వారి జీవనాధారమైన వలలను చిద్రం చేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన మత్స్యకారుల నుండి ఈ ప్రాంత మత్స్యకారులకు భద్రత కల్పించడంతోపాటు అవసరమైన గస్తీ నిర్వహించేందుకు మేకనైజ్డ్ మర బోటును సోమవారం కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించాడు. తీర ప్రాంతంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను శాసన సభ్యులు దృష్టికి తీసుకొని పోగా ఆయన సీఎంతో మాట్లాడి 50 లక్షల విలువైన మర బోటును మంజూరు చేయించాడు.స్థానిక నాయకులు మత్స్యకారులతో కలిసి జువ్వల దీన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద బోటును ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 974 కిలోమీటర్లను దీర్ఘ వీర ప్రాంతం ఉన్న నెల్లూరు జిల్లాలో తరచూ సరిహద్దు గొడవలు జరుగుతున్నాయని పరిష్కరించే దిశగా మత్స్యకారుల గస్తీకై మర బోటును మంజూరు చేయించడం జరిగిందన్నారు. జువ్వల దీన్నె రామాయపట్నం ప్రాంతాలలో ఫిషింగ్ హార్బర్ నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బోగోలు మండల వైకాపా కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, మత్స్యకార గ్రామాల కాపులు ప్రజలు తదితరులు ఉన్నారు.

టిడ్కో గృహాల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

-జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : స్థానిక వెంకటేశ్వరపురం వద్దనున్న టిడ్కో గృహాల వద్ద మౌలిక వస తులు కరువయ్యాయని, తక్షణమే మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, జనసేన జిల్లా అధ్య క్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. 54 వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం వద్దనున్న టీడ్కో గృహాల వద్ద జనం కోసం జనసేన, భవిష్యతు గ్యారెంటీ కార్యక్రమాన్ని మనుక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు మాట్లాడుతూ డిట్కో ఇళ్ల వద్ద చిన్నపాటి వర్షానికి డ్రైన్ లు నిండి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని అన్నారు. నీరు రోడ్డుపై పారడంతో దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. పలు వీధుల్లో కూడా వీధి లైట్లు వెలగడం లేదన్నారు. కనీస సౌకర్యాలు అయిన సైడ్ డ్రైన్ లు , వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో జనసేన, తెలుగు దేశం పార్టీలు అభివృద్ధి కార్య క్రమాలు చేస్తామని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన , టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టె వెంకటేశ్వర్లు , క్లస్టర్ ఇంఛార్జి షేక్.ఆలియా, డివిజన్ ఇంఛార్జి సుల్తాన్ బాషా, నాయకులు కుకా ప్రభాకర్, ప్రవీణ్, సాయి, మని తదితరులు పాల్గొన్నారు.

అసైన్‌మెంట్ చట్టానికి వైసీపీ తూట్లు..దళితుల బతుకుల్లో తీరని పాట్లు

దళిత సంఘర్షణ సమితి ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అసైన్మెంటు చట్టానికి తూట్లు పొడిచి దళిత గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతి పత్రం అందచేసారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి మాట్లాడుతూ జిల్లాలో 40వేల ఎకరాల భూములకు పట్టాదారు పాసు పుస్తకాలతో పాటు భూ హక్కులు కల్పిస్తామని చెప్పడం శుభ పరిణామం అయినప్పటికీ అందులో బడుగువర్గాల్కెన దళిత గిరిజన వర్గాలకు భూములు హక్కులు కల్పించలేక పోతున్నారని తెలిపారు. ఇటీవల ప్రభుత్వంవారు అసైన్మెంటు చట్టాన్ని పాక్షికంగా రద్దు చేసారని 1/77 చట్టానికి తూట్లు పొడిచారు. అసై న్మెంటు భూమి ఎవరి వద్ద ఉంటుందో వారికే పట్టాదారు పాసుబుక్కు హక్కులు కల్పిస్తామని చట్టాన్ని సవరణ చేసి వివరించారు. దాని మూలకంగా ఎస్.సి., ఎస్.టి. దళిత గిరిజనులు ధనవంతులు భూస్వామి వర్గం ఆక్రమించుకున్న విషయం తెలిసిందే. మరలా ఇప్పుడు భూమలన్నీ కూడా 20 సంవత్సరం అనుభవం ఉందనివారికి ధారాదత్తం చేసే మాపరిస్థితి ఏమిటి. ఇనామ్ దారులభూముల్లో100సంవత్సరాలు అనుభవం ఉన్న దళిత గిరిజనులకు పట్టాలు ఇవ్వడం లేదని తెలిపారు. అనేక మంది ధనబలం, అంగబలం, వ్యవసాయ యంత్రాలతోటి ఒకొక్కరు 20 నుంచి 30 ఎకరాల వరకు ఆక్రమించుకుని ఉన్నారు. వారు బినామీ పేర్లతో వారి కుటుంబ సభ్యులపేర్లమీద ఎవరి అను భవంలో ఉంటే వారికి పట్టాలు ఇస్తామని చెప్పడం వల్ల అందులో 95 శాతం బడుగువర్గాలకు ఒక ఎకరా కూడా రాదని పేర్కొన్నారు.ఇప్పుడు భూములు ఆక్రమించుకున్న పెద్దలు అందరూ 95 శాతం పాలక వర్గానికి చెందిన కులాల వారికే భూములు చెందుతున్నాయని తెలిపారు. గతంలో ఇచ్చిన అసైన్మెంటు

భూములకు వారసులకు కూడా ఇవ్వకుండా ముప్పతిప్పలు పెడుతున్నారని తెలిపారు. ఆ భూములకు కూడా రికార్డు హక్కులు కల్పించలేదన్నారు.95 శాతం పాలకవర్గ కులానికి మాత్రమే రైతు భరోసా కోట్ల రూపాయలు వెళుతున్నాయని అన్నారు. కింది వర్గాలకు న్యాయం జరగడం లేదు. రెవిన్యూ అధికారులకు డబ్బు లు ఇవ్వలేదని పేద వర్గాల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. బడుగువర్గాల భూములన్నింటిమీద బడుగువర్గాలకు హక్కులు కల్పించి ఒక్కొక్కరు 20 ఎకరాలు ఆక్రమించుకున్నదానికి భూమికి హక్కులు కల్పిస్తామని చెప్పడం వల్ల బడుగు వర్గాలు నష్టపోతారు. కాబట్టి ప్రభుత్వం అసైన్మెంటు చట్టం ప్రకారం 75 శాతం భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లో ఆక్రమించుకునే వారికి 20 ఎకరాలు ఇస్తే ఒప్పుకోమని కోరుతున్నట్లు తెలియచేసారు. వచ్చేభూ పంపిణీలో పేదలకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకొంటున్నట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన జిల్లా ఉపాధ్యక్షులు బిళ్ళా మస్తానయ్య, చిట్టేటి చందన, చింతల రమణయ్య, గోళ్ళ అన్నపూర్ణమ్మ, చింతల శాలిని, ఏడుకొండలు, జి అశోక్, కె వెంకయ్య, బుట్టి తిరుపతమ్మ, జి శ్రీనయ్య, సూరి జ్యోతి, గడ్డం సుసన్న, టి వాణి, బుట్టి పద్మ, గోళ్ళ విజయమ్మ, బుట్టి నరసమ్మ, పాల్గొన్నారు.